# Visit of Minister of Foreign Affairs of Maldives to India (April 15-16, 2021)

April 14, 2021

# మాల్దీవుల విదేశీ వ్యవహారాల మంత్రి భారత్ పర్యటన (ఏప్రిల్ 15-16, 2021)

ఏప్రిల్ 14, 2021

మాల్దీవుల విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ శ్రీ అబ్దుల్లా షాహిద్ కార్యనిర్వాహక పర్యటన నిమిత్తం 2021 ఏప్రిల్ 15-16 తేదీల్లో భారత్‌ను సందర్శించనున్నారు.

న్యూఢిల్లీకి తన పర్యటన సందర్భంగా, ద్వైపాక్షిక, పరస్పరం ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరపడం కోసం 16 ఏప్రిల్ 2021న విదేశాంగ మంత్రి షాహిద్ విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్‌ను కలుసుకోనున్నారు.

వర్చువల్ పద్ధతిలో జరగనున్న రైసీనా చర్చలోని "ఫైనాన్సింగ్ ఫర్ సన్" మరియు "గ్లోబల్ పబ్లిక్ హెల్త్ ఆఫ్టర్ ద పాండెమిక్" అనే సెషన్లలో విదేశాంగ మంత్రి షాహిద్ పాల్గొంటారు.

హిందూ మహాసముద్ర ప్రాంతంలో మాల్దీవులు భారత్‌కు ఒక కీలక సముద్ర పొరుగు దేశంగా ఉంది, అలాగే ప్రధాన మంత్రి విజన్ అయిన 'సాగర్' – ఈ ప్రాంతంలో అందరికీ రక్షణ మరియు అభివృద్ధిలో ముఖ్యమైన మరియు ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. ఇరు దేశాల మధ్య నెలకొన్న సన్నిహిత ద్వైపాక్షిక సహకారం మరింత పుంజుకోవడానికి విదేశాంగ మంత్రి షాహిద్ పర్యటన దోహదం చేస్తుందని భావిస్తున్నారు.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 14, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.